

G.Rajesh B.E.,
Chief Editor

# INB టైమ్స్

తెలుగు దినపత్రిక
మేము సామాన్యుడు వైపు




Published from:TELANGANA | EDDITOR:G RAJESH | శనివారం 27 ఏప్రిల్ 2024 | Inbtimes.com | సంపుటి:2 సంచిక:272 పేజీలు:6

WWW.INBTVNEWS.COM | PUBLISHED FROM HYDERABAD,KHAMMAM,WARANGAL,MEDAK,MAHABUB NAGAR,NALAGONDA,KARIM NAGAR | Email:inbtimes@gmail.com


# రాజీనామా లేఖ రెడీగా పెట్టుకో..



- సంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ ప్రచార సభలో రేవంత్ రెడ్డి
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందంటే కార్యకర్తల కష్టం.. గొప్పతనమని వ్యాఖ్య
- ఉద్యోగాలు వస్తాయని యువత ఉద్యమం చేసిందన్న రేవంత్ రెడ్డి
- కానీ కేసీఆర్ కుటుంబానికే ఉద్యోగాలు వచ్చాయని విమర్శ
- కేసీఆర్ చేతిలో తెలంగాణ తల్లి పదేళ్లు బలయిందని ఆగ్రహం
- ఆగస్టు 15వ సిద్దిపేటకు పట్టిన శని విరగడవుతుంది.
- హరీష్ మోసానికి ముసుగు అమరవీరుల స్తూపం.
- మోసం చేయాలి అంటే అదే యాదికొస్తాది. హరీష్ రావు
- గ్రామాలపై మండిపడ్డ సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ రాష్ట్రం ఇస్తే ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయంగా నష్టపోతామని తెలిసినా సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చేందుకు సోనియా గాంధీ రాష్ట్రాన్ని ఇచ్చారన్నారు. సోనియమ్మ రాష్ట్రాన్ని ఇచ్చిన తర్వాత పదేళ్ల పాటు తెలంగాణ కేసీఆర్ కబంధ హస్తాల్లో చిక్కుకుపోయిందన్నారు.సంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ ప్రచార సభకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది అంటే అది కార్యకర్తల కష్టం... గొప్పతనమే అని కొనియాడారు. భుజం కాయలు కాసేలా కార్యకర్తలు పార్టీ జెండాను మోశారన్నారు.

2లో

## సుప్రీంకోర్టు తీర్పు ప్రతిపక్షాలకు చెంపపెట్టు:



- ఈవీఎం ఓట్లను వీవీప్యాట్ స్లిప్పులతో క్రాస్ చెక్ చేయడానికి సుప్రీంకోర్టు నిరాకరణ
- ప్రజాస్వామ్యానికి ఇది గొప్ప రోజన్న మోదీ
- ఈవీఎంలపై ప్రతిరోజు విమర్శలు చేస్తున్నారని విమర్శ

2లో

## పోలీసులను ఆశ్రయించిన జేడీ



2లో

- గతంలో ఓబుళాపురం మైనింగ్ కేసులో గాలి జనార్దన్ రెడ్డికి జైలుశిక్ష
- నాడు విచారణ అధికారిగా ఉన్న వీవీ లక్ష్మీనారాయణ
- తనను చంపేందుకు విశాఖపట్నంలో కుట్ర జరుగుతోందన్న జేడీ
- విశాఖ సీపీకి లిఖితపూర్వక ఫిర్యాదు

## దేశంలో ముగిసిన రెండో దశ ఎన్నికల పోలింగ్

- దేశంలో ఏడు దశల్లో లోక్ సభ ఎన్నికలు
- ముగిసిన రెండో దశ పోలింగ్
- 13 రాష్ట్రాల్లో 88 లోక్ సభ స్థానాలకు పోలింగ్
- దేశంలో సార్వత్రిక ఎన్నికలు మొత్తం ఏడు దశల్లో ఎన్నికలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.
- రెండో దశలో భాగంగా 13 రాష్ట్రాల్లోని 88 ఎంపీ స్థానాల్లో పోలింగ్ ముగిసింది.

2లో





## నేడు వైసీపీ మేనిఫెస్టో విడుదల



- ఐ ఎన్ బి టెన్ విశాఖపట్నం ఏప్రిల్ 26
- మేనిఫెస్టో విడుదల చేయనున్న వైఎస్ఆర్సీపీ పార్టీ
- వైసీపీ మేనిఫెస్టో విడుదల కానుంది
- తాడేపల్లి లోని వైసీపీ పార్టీ కేంద్ర కార్యాలయంలో సీఎం జగన్ మేనిఫెస్టోను విడుదల చేస్తారు
- ఇప్పటికే అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే ఆచరణకు సాధ్యమయ్యే మరికొన్ని హామీలు
- ప్రజాకర్షణ పథకాలను సీఎం జగన్ ప్రకటిస్తారని తెలుస్తోంది
- ముఖ్యంగా ఈ మేనిఫెస్టో మహిళలు, రైతులు, యువతకు ఎక్కువగా ప్రాధన్యత ఇవ్వనున్నట్లు తెలుస్తోంది..

## ఇకపై ఏటా రెండు సార్లు సీబీఎస్ఈ బోర్డు పరీక్షలు!



- 10, 12వ తరగతి పరీక్షలు ఏటా రెండు సార్లు నిర్వహించేలా కేంద్ర విద్యాశాఖ కసరత్తు
- అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో అడ్మిషన్లకు ఇబ్బంది లేకుండా ప్రణాళిక
- ఈ విషయమై వచ్చే నెలలో పాఠశాలల
- ప్రిన్సిపాళ్లతో విద్యాశాఖ సమావేశం వచ్చే విద్యాసంవత్సరం నుంచే అమలుకు యత్నం
- కేంద్రం ప్రవేశపెట్టిన జాతీయ విద్యావిధానానికి అనుగుణంగా సీబీఎస్ఈ పరీక్షల్లో మార్పులు

2లో

## రాజీనామా లేఖ

# రెడీగా పెట్టుకో



తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని రాష్ట్ర యువత ఉద్యమం చేసిందన్నారు. కానీ పేదల ఉద్యోగాల గురించి ఈ పదేళ్ల కాలంలో కేసీఆర్ ఎప్పుడూ పట్టించుకోలేదని విమర్శించారు. కుమారుడు, కూతురు, అల్లుడు, బంధువులకు మాత్రమే కేసీఆర్ ఉద్యోగాలు ఇచ్చారని ఆరోపించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఎల్బీ స్టేడియంలో 25వేల మందికి నియామక పత్రాలు ఇచ్చామన్నారు.కేసీఆర్ చేతిలో పదేళ్లు తెలంగాణ తల్లి బలయిందన్నారు. సోనియా గాంధీ ఆరు గ్యారెంటీలు ఇచ్చారని... మనం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఐదు గ్యారెంటీలను అమలు చేశామన్నారు. ఏం పోయే కాలం వచ్చిందో కేసీఆర్ ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేశారని ధ్వజమెత్తారు. నాడు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇస్తే ఆ ఇళ్లు డబ్బాలు అన్న కేసీఆర్ ఇన్నేళ్లలో ఇచ్చిన డబుల్ బెడ్రూంలు ఎన్ని అని ప్రశ్నించారు.కేసీఆర్ తన బిడ్డ కోసం బీజేపీని గెలిపించాలనుకుంటున్నారని ఆరోపించారు. జహీరాబాద్‌కు ఫార్మా సిటీని తీసుకువచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుందని హెచ్చరించారు. మోదీ, అమిత్ షాలు కలిసి రిజర్వేషన్లను రద్దు చేయాలని నిర్ణయించుకున్నారన్నారు. రిజర్వేషన్ల రద్దు బీజేపీ విధానం అన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పు

# ప్రతిపక్షాలకు చెంపపెట్టు:



ఈవీఎంలలో పోలైన మొత్తం ఓట్లను వీవీప్యాట్ స్లిప్పులతో క్రాస్ చెక్ చేయడానికి నిరాకరిస్తూ సుప్రీంకోర్టు తీర్పును వెలువరించిన సంగతి తెలిసిందే. దీనిపై ప్రధాని మోదీ స్పందిస్తూ... సుప్రీంకోర్టు తీర్పు ప్రతిపక్షాలకు చెంపపెట్టు అని అన్నారు. సుప్రీం తీర్పుతో దేశ ప్రజలకు కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈవీఎంలపై విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ కు ఇది చెంప దెబ్బ అన్నారు. ప్రజాస్వామ్యానికి ఈరోజు గొప్ప రోజని చెప్పారు.ఈవీఎంలపై విపక్షాలు స్వార్థ ప్రయోజనాల కోసం ప్రతి రోజూ విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. బ్యాలెట్ బాక్సులను దోచుకోవాలని కలలు కంటున్న వారి కుట్రలకు సుప్రీంకోర్టు తీర్పుతో పెద్ద దెబ్బ తగిలిందని అన్నారు. బీహార్ లోని అరారియాలో బహిరంగ సభలో ప్రసంగిస్తూ మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు.ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కాంగ్రెస్ పార్టీ హిందువుల పట్ల పక్షపాత వైఖరిని ప్రదర్శిస్తోందని మోదీ మండిపడ్డారు. మన దేశంలోని వనరులపై తొలి హక్కు పేదలదేనని చెప్పారు. ఎస్సీలు, ఎస్టీలు, ఓబీసీల హక్కులను హరించడానికి కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని విమర్శించారు

# దేశంలో ముగిసిన రెండో దశ ఎన్నికల పోలింగ్




దేశంలో సార్వత్రిక ఎన్నికలు మొత్తం ఏడు దశల్లో ఎన్నికలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. నేడు రెండో దశలో భాగంగా 13 రాష్ట్రాల్లోని 88 ఎంపీ స్థానాల్లో పోలింగ్ జరిగింది. కొద్దిసేపటి కిందట పోలింగ్ ముగిసింది. సాయంత్రం 7 గంటల సమయానికి 60.96 శాతం ఓటింగ్ నమోదైనట్టు కేంద్ర ఎన్నికల సంఘం ఓ ప్రకటనలో తెలిపింది. త్రిపురలో ఒక లోక్ స్థానానికి ఎన్నికలు జరగ్గా, అత్యధికంగా 77.93 శాతం ఓటింగ్ నమోదైంది. చత్తీస్ గఢ్ లో 72.13 శాతం, పశ్చిమ బెంగాల్ లో 71.84 శాతం, మహారాష్ట్రలో 53.51 శాతం ఓటింగ్ నమోదైంది.బీహార్ లో తొలి దశ కంటే రెండో దశలో అత్యధిక పోలింగ్ నమోదైంది. ఇవాళ బీహార్ లో 5 లోక్ సభ స్థానాలకు ఎన్నికలు జరగ్గా, 53.03 శాతం పోలింగ్ జరిగింది.ఉత్తరప్రదేశ్ లో సాయంత్రం 5 గంటల సమయానికి 52.74 శాతం ఓటింగ్ నమోదైంది.రాజస్థాన్ లో 13 ఎంపీ స్థానాలకు పోలింగ్ జరగ్గా, సాయంత్రం 5 గంటల సమయానికి 59.19 శాతం ఓటింగ్ జరిగింది. కర్ణాటకలో 14 స్థానాలకు పోలింగ్ జరగ్గా, సాయంత్రం 5 గంటల వరకు 63.9 శాతం ఓటింగ్ నమోదైంది.ఇక, రెండో దశలో కేరళలో అత్యధికంగా 20 లోక్ సభ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. కేరళలో సాయంత్రం 6 గంటల సమయానికి 67.27 శాతం పోలింగ్ జరిగినట్టు గుర్తించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రాతినిధ్యం వహిస్తున్న వాయనాడ్ ఎంపీ స్థానం కూడా రెండో దశలో పోలింగ్ జరుపుకుంది.

# ఇకపై ఏటా రెండు సార్లు సీబీఎస్ఈ బోర్డు పరీక్షలు!



వచ్చే ఏడాది నుంచి రెండుసార్లు టెన్త్, ఇంటర్ సీబీఎస్ఈ బోర్డు పరీక్షలు నిర్వహించే దిశగా కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ప్రయత్నాలు ప్రారంభించింది. అయితే, సెమిస్టర్ విధానాన్ని మాత్రం ప్రారంభించే యోచన లేదని తెలుస్తోంది. ఈ విషయమై పాఠశాలల ప్రిన్సిపాళ్లతో వచ్చే నెలలో చర్చలు కూడా జరిపేందుకు విద్యాశాఖ సమాయత్తమవుతోంది. అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో అడ్మిషన్లపై ప్రభావం లేకుండా పరీక్షలు నిర్వహించాలని యోచిస్తోంది.కేంద్రం ప్రవేశపెట్టిన జాతీయ విద్యావిధానానికి అనుగుణంగా సీబీఎస్ఈ పరీక్షల్లో మార్పులు చేయాలని నేషనల్ కరికులమ్ ఫ్రేమ్‌వర్క్ ముసాయిదా కమిటీ గతంలో సూచించింది. ఇస్రో మాజీ చైర్మన్ కె. కస్తూరీ రంగన్ సారథ్యంలోని ఈ కమిటీ 11, 12వ తరగతి విద్యార్థులకు సెమిస్టర్ విధానాన్ని వర్తించాలని ప్రతిపాదించింది.ఈ విషయంపై గతేడాది అక్టోబర్‌లో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ సీబీఎస్ఈ విద్యార్థులు రెండు సార్లు పరీక్షకు హాజరుకావడం తప్పనిసరేమీ కాదని అన్నారు. ఇంజినీరింగ్ కోర్సుల ప్రవేశ పరీక్ష జేఈఈ మాదిరిగానే స్టూడెంట్స్ ఏడాదికి రెండు సార్లు పది, పన్నెండవ తరగతుల పరీక్షలు రాసే అవకాశం ఉంటుందన్నారు. పరీక్షలకు హాజరవడం ఐచ్ఛికమని స్పష్టం చేశారు.

# పోలీసులను ఆశ్రయించిన జేడీ



సీబీఐ మాజీ జేడీ, జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు వీవీ లక్ష్మీనారాయణ విశాఖ నార్త్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. అయితే, అనూహ్య రీతిలో ఆయన పోలీసులను ఆశ్రయించడం చర్చనీయాంశంగా మారింది.తనకు ప్రాణహాని ఉందంటూ లక్ష్మీనారాయణ విశాఖ పోలీస్ కమిషనర్ కు ఇవాళ ఫిర్యాదు చేశారు. తనను అంతమొందించేందుకు గాలి జనార్దన్ రెడ్డి అనుచరులు ప్రణాళిక రచించారని ఆరోపించినట్టు తెలుస్తోంది.గతంలో ఓబుళాపురం మైనింగ్ కేసులో గాలి జనార్దన్ రెడ్డి తదితరులు జైలుకు వెళ్లడం తెలిసిందే. అప్పుడు విచారణ అధికారిగా ఉన్నది లక్ష్మీనారాయణే.ఈ నేపథ్యంలో, ఇవాళ విశాఖ సీపీని కలిసిన లక్ష్మీనారాయణ... విశాఖలో తనను చంపేందుకు కుట్ర జరుగుతోందని లిఖితపూర్వక ఫిర్యాదు అందించారు. తనకు రక్షణ కల్పించాలని కోరారు.

# రెట్టించిన ఉత్సాహంతో పశ్చిమంలో అడారి ఎన్నికల ప్రచారం



ఐ ఎన్ బి టైమ్స్ విశాఖపట్నం ఏప్రిల్ 26 :ఎన్నికల ప్రచారంలో భాగంగా కుమారి కళ్యాణ మండపం నుండి 91,92 వార్డులలో జీవీఎంసీ కో ఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనం%ఎ%ద్ కుమార్ సుమారు 1000 బైకులతో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు కుమారి కళ్యాణ మండపం నుండి గోపాలపట్నం మెయిన్ రోడ్డు మీదుగా భాజీ జంక్షన్, పాత గోపాలపట్నం, ఎస్సీ కాలనీ, లక్ష్మీ నగర్ వరకు బైక్ ర్యాలీతో రోడ్ షో నిర్వహించి, లక్ష్మీ నగర్ నుండి ఇందిరా నగర్, గణేష్ నగర్, నరసింహ నగర్ ప్రాంతాల్లో పర్యటించి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేసిన సంక్షేమ పథకాలను అభివృద్ధిని ప్రజలకు తెలియపరుస్తూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ పరిశీలకులు ఎస్ ఏ రెహమాన్, పేడాడ రమణి కుమారి , రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గునిశెట్టి శ్రీనివాసరావు, 92 వ వార్డు అధ్యక్షులు గొర్లె అప్పలస్వామి నాయుడు, గేదెల మురళీకృష్ణ, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, కన్వీనర్లు, గృహసారథులు, వివిధ అనుబంధ సంస్థల మహిళలు పాల్గొన్నారు.

# 27వార్డులో ముమ్మర ప్రచారం



ఐ ఎన్ బి టైమ్స్ విశాఖపట్నం ఏప్రిల్ 26 ::దక్షిణ నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ ప్రచారం ముమ్మరంగా కొనసాగుతున్నాయి. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం 27వ వార్డు వైసిపి నాయకులు సర్వేశ్వర్ రెడ్డి, ఆధ్వర్యంలో దొండపర్తి జంక్షన్ లో కొలువుదీరిన శ్రీ ఎరుకుమాంబ ఆలయంలో పూజలు చేసి ప్రచార ర్యాలీ ప్రారంభించారు. ఆయనతో పాటు జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, మాజీ కార్పొరేటర్ రవిరాజు, పద్మనాభం అమ్మాజి తదితర ముఖ్య నాయకులు పాల్గొని వాసుపల్లి తో పాటు ఓటర్లను అభ్యర్థించారు. కూటమి కుండ బద్దలు కొడతామని, దక్షిణంలో అత్యధికంగా ఉండే మైనారిటీ ముస్లింలు క్రిస్టియన్ లు వైసీపీకి మాత్రమే ఓటు వేస్తున్నారన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే బిజెపితో జతకట్టిన టిడిపి జనసేన అసలు గుట్టు బట్టబయలు అయిందన్నారు. ప్రజల్ని ఇక మభ్య పెట్టలేరని జగనన్న అందించిన సంక్షేమ పథకాలే తమకు వెపన్ లా పనిచేస్తున్నాయన్నారు. ప్రతి ఇంటికి లబ్ధి చేకూర్చిన వైసీపీ ప్రభుత్వానికి మళ్లీ గెలిపించుకోవడానికి ప్రజల సంతోషంగా మద్దతు తెలుపుతున్నారని వాసుపల్లి గణేష్ కుమార్ వెల్లడించారు. ఎండను కూడా లెక్క చేయనీ జన వాహిని బలం మాదని అన్నారు. అన్ని వార్డులో విస్తృతంగా వైసిపి ప్రచారాలు కొనసాగుతున్నాయన్నారు. కుమారుడు వాసుపల్లి సూర్య, కోడలు రాశి, మరోపక్క మా నాయకులు ద్రోణం శ్రీవాత్సవ్, మూగి శ్రీనివాస్ ఆయా వార్డుల్లో గడప గడపకు వెళ్లి ప్రజల్ని అభ్యర్థిస్తున్నారన్నారు.27 వార్డు ప్రచారంలో గొల్లపు రఘు రాం, చిట్టిబోయిన శివ, అజయ, అశోక్, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన జాయింట్ సిపి



ఐ ఎన్ బి టైమ్స్ విశాఖపట్నం ఏప్రిల్26:సాధారణ ఎన్నికల నేపద్యంలో అడిషనల్ డి.జి.పి, కమీషనర్ ఆఫ్ పోలీస్ %డ% అడిషనల్ జిల్లా మేజిస్ట్రేట్ .ఏ.రవి శంకర్, ఐ.పీ.ఎస్., ఆదేశాలతో జాయింట్ సీపీ ఫక్కీరప్ప కాగినెల్లి నగరలోని పలు ప్రాంతాలలో గల సమస్యాత్మక పోలీంగ్ కేంద్రాలను ఈ రోజు అకస్మాత్తుగా వెళ్లి, పరిశీలించి తగు ఆదేశాలను జారీ చేశారు. సీపీ ఆదేశాలతో నగర పోలీసు ఉన్నతాధికారులు నగర పరిధిలో సమస్యాత్మక పోలీంగ్ కేంద్రాలను సందర్శిస్తూ , ఏర్పాట్లను పర్యవేక్షించడం విదితమే, అందులో భాగముగా ఈ రోజు జాయింట్ సీపీ ఎం.వి.పి పోలీస్ స్టేషన్ పరిధిలో గల కృష్ణా కాలేజ్ మరియు ఇతర సమస్యాత్మక పోలీంగ్ కేంద్రాలను పరిశీలించి, అక్కడ రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలను పరిశీలించారు. పోలీంగ్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చేపట్టాల్సిన భద్రత చర్యల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. మే 13 న జరిగే సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునేలా గట్టి చర్యలు చేపట్టాలని తెలిపారు.ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అందరూ సహకరించాలని ఈ సందర్భముగా జాయింట్ సీపీ కోరారు.


# వైసీపీకీ ముస్లింల మద్దతు కీలకం

## 35వ వార్డు మసీదుల్లో అభ్యర్థించిన బొత్స ఝాన్సీ, వాసుపల్లి..




ఐ ఎన్ బి టైమ్స్ విశాఖపట్నం ఏప్రిల్ 26 :వచ్చే ఎన్నికల్లో వైసీపీకి మద్దతు కోరుతూ 35 వ వార్డు మసీదులో ముస్లిం యువత, పెద్దలను విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ తో కలిసి దక్షిణ నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ కలిసి అభ్యర్థించారు. 35వ వార్డు రామకృష్ణ థియేటర్ సమీపంలో శుక్రవారం ఆజాం రిజర్వ్ లైన్ మసీదు, కుర్బాన్ మసీద్ లో జరిగిన నమాజ్ అనంతరం బయటకు వచ్చిన ముస్లిం సోదరులను ఆప్యాయంగా పలకరించి మద్దతు కోరారు.ఈ సందర్భంగా బొత్స ఝాన్సీ, వాసుపల్లి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గడిచిన ఐదేళ్లలో ముస్లింల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అంతేకాకుండా అన్ని రకాల పదవులలో ఉద్యోగాలలో సముచిత స్థానం కల్పించారన్నారు. ఈ ఎన్నికల్లో మన జగన్మోహన్ రెడ్డి ని మరొక్కసారి ముఖ్యమంత్రి చేయాలని కావున ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.ముస్లిం సోదరుల అత్యధిక శాతం వైసీపీకి మద్దతుగా ఉన్నారనీ బొత్స ఝాన్సీ వాసుపల్లి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దక్షణ నియోజకవర్గం ఎన్నికల పరిశీలికలు ద్రోణం రాజు శ్రీ వాత్సవ్, డాక్టర్ జహీర్ అహ్మద్, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు ముజీబ్ ఖాన్,35వ వార్డు అధ్యక్షుడు ఆలుపున కనక రెడ్డి, ఆది విష్ణు రెడ్డి, వాసర్ల సుబ్రహ్మణ్యం, ముస్లిం మైనార్టీ పెద్దలు వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాలను ఢీ కొట్టిన ట్యాంకర్ : మాచర్ల



ఐ ఎన్ బి టైమ్స్ మాచర్ల ప్రతినిధి ఏప్రిల్ 26 :పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం మాచర్ల పట్టణంలోని బస్టాండ్ సెంటర్ మెయిన్ రోడ్డు నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్లో టర్నింగ్ వద్ద శుక్రవారం రోడ్డు ప్రమాదం జరిగింది. రెండు ద్విచక్ర వాహనాలను అదుపుతప్పి ట్యాంకర్ వేగంగా ఢీ కొట్టింది. ట్యాంకర్ ఢీకొట్టగానే ద్విచక్ర వాహనదారులు కిందకు దూకి ప్రమాదం నుంచి బయటపడ్డారు. వాహనదారుల్లో ఒకరు మాచర్ల పట్టణంలోని స్టూడియో వ్యక్తి కాగా మరొకరి వివరాలు తెలియాల్సింది .

---

## మాచర్లలో చలివేంద్రాన్ని ప్రారంభించిన జేసీ




ఐ ఎన్ బి టైమ్స్ మాచర్ల ప్రతినిధి ఏప్రిల్ 26 :పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వేసవిలో గ్రామాల నుంచి మాచర్ల పట్టణంలో వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించేదుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాచర్ల పట్టణానికి వచ్చే పరిసర ప్రాంతాలలోని ప్రజలు ఈ అవకాశం వినియోగించుకోవాలని కోరారు.

---

## వైసీపీని వీడి టిడిపిలోకి చేరిక



ఐ ఎన్ బి టైమ్స్ వెల్దుర్తి ప్రతినిధి 26 :పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం పట్ల వీడు గ్రామం వైసిపి పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలు, వైసిపి ప్రభుత్వ విధివిధానాలు నచ్చక,అభివృద్ధి అనేది టిడిపి తొనే సాధ్యమని,వైసిపి పార్టీని వీడి టిడిపి పార్టీ లో కి, ఎన్ డి ఏ కూటమి అభ్యర్థి అయిన జూలకంటి బ్రహ్మారెడ్డి వారికి టిడిపి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అరాచకాలు అణిచివేయాలన్నా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అభివృద్ధి జరగాలన్న చంద్రబాబు నాయుడు గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరికీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్ల వేడికి చెందిన పలువురు టిడిపి కార్యకర్త నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## దుర్గి మండలంలో వైసిపి ప్రచారం



ఐ ఎన్ బి టైమ్స్ దుర్గి ప్రతినిధి ఏప్రిల్ 26:మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలం ధర్మవరం, ఆత్మకూరు గ్రామంలో ఎన్నికల ప్రచారం కార్యక్రమం నిర్వహించిన పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు, మాచర్ల నియోజకవర్గం వై.యస్.ఆర్.సి.పి అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

---

## పిన్నెల్లి రమాదేవి కి బ్రహ్మరథం పట్టిన పశు వేముల,అనుపు తండా ప్రజలు



ఐ ఎన్ బి టైమ్స్ విజయపురి సౌత్ ప్రతినిధి ఏప్రిల్ 26 :పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గ మాచర్ల మండలం లోని పశువేముల, పెద్దఅనుపు తండా, గ్రామాలలో పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు, మాచర్ల నియోజకవర్గం వై.యస్.ఆర్.సి.పి అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సతీమణి పిన్నెల్లి రమా దేవి గ్రామాల వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో జరిగిన సంక్షేమం మరియు అభివృద్ధిని వివరిస్తూ, రానున్న ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి గెలిపించుకోవడం వలన ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అభివృద్ధి మరింత జరుగుతుంద ప్రసంగించారు , ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పసువేముల, పెద్ద అనుపు తండ, మండే ఎండల సైతం లెక్కచేయకుండా,ప్రజలు వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు పిన్నెల్లి రమాదేవి కి హారతులు ఇచ్చి బ్రహ్మరథం పట్టారు.

---

## ఈసీ కీలక నిర్ణయం




ఐ ఎన్ బి టైమ్స్ విశాఖపట్నం ఏప్రిల్ 26 ::ఏపీలో ఎన్నికల సంఘం (ఈసీ) కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తు గడువు పెంచాలని ఈసీని ఉద్యోగ సంఘాలు కోరాయి.ఈ నెల 30 వరకు గడువు పెంచాలని విజ్ఞప్తి చేశాయి. దాంతో పాటు పోస్టల్ బ్యాలెట్ కోసం ప్రత్యేక సెలవు మంజూరు చేయాలని కోరాయి. అంతకుముందు ఈ నెల 26 వరకు పోస్టల్ బ్యాలెట్‌కు ఈసీ గడువు పొడిగించింది.

---

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన జాయింట్ సిపి




ఐ ఎన్ బి టైమ్స్ విశాఖపట్నం ఏప్రిల్26:సాధారణ ఎన్నికల నేపద్యంలో అడిషనల్ డి.జి.పి, కమీషనర్ ఆఫ్ పోలీస్ అడిషనల్ జిల్లా మేజిస్ట్రేట్ .ఏ.రవి శంకర్, ఐ.పీ.ఎస్.,ఆదేశాలతో జాయింట్ సీపీ ఫక్కిరప్ప కాగినెల్లి నగరలోని పలు ప్రాంతాలలో గల సమస్యాత్మక పోలీంగ్ కేంద్రాలను ఈ రోజు అకస్మాత్తుగా వెళ్లి, పరిశీలించి తగు ఆదేశాలను జారీ చేశారు.సీపీ ఆదేశాలతో నగర పోలీసు ఉన్నతాధికారులు నగర పరిధిలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శిస్తూ , ఏర్పాట్లను పర్యవేక్షించడం విదితమే, అందులో భాగముగా ఈ రోజు జాయింట్ సీపీ ఎం.వి.పి పోలీస్ స్టేషన్ పరిధిలో గల కృష్ణా కాలేజ్ మరియు ఇతర సమస్యాత్మక పోలీంగ్ కేంద్రాలను పరిశీలించి, అక్కడ రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలను పరిశీలించారు. పోలీంగ్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చేపట్టాల్సిన భద్రత చర్యల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. మే 13 న జరిగే సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునేలా గట్టి చర్యలు చేపట్టాలని తెలిపారు.ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అందరూ సహకరించాలని ఈ సందర్భముగా జాయింట్ సీపీ కోరారు.

# అన్నదాతలకు అండగా

### నిలిచేది టిడిపి ప్రభుత్వమే : జూలకంటి

- రైతులకు ఏడాదికి 20000 ఆర్థిక సాయం
- ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు



ఐ ఎన్ బి టైమ్స్ మాచర్ల ప్రతినిధి ఏప్రిల్ 26 :పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం మాచర్ల ,అన్నదాతలకు అండగా నిలిచేది టిడిపి ప్రభుత్వం మాత్రమేనని ఎన్డీఏ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. శుక్రవారం మాచర్ల పట్టణంలోని పార్టీ కార్యాలయంలో వెల్దుర్తి మండల పరిధిలోని పట్లవీడు శివలింగాపురం గ్రామాలకు బీసీ ఎస్టీ ఎస్సీ చెందిన 70 కుటుంబాల వారు జగన్మోహన్ రెడ్డి పరిపాలన తీరు నచ్చక బత్తుల అంకమ్మరావు ఆధ్వర్యంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మధుబాబు ఎన్డీఏ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి సమక్షంలో వైసీపీని వీడి టిడిపిలో చేరారు సాయికుమార్ మల్లయ్య శీను శివయ్య రమణ వెంకటేష్ తాడికొండ అంజిరెడ్డి పెదకోటయ్య నాగరాజు చల్లా వెంకట్రావు నాగేశ్వరరావు గోపయ్య లకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ రైతులకు ఏడాదికి 20000 ఆర్థిక సాయం చేయడం జరుగుతుందని వివరించారు. మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవ్వటం జరుగుతుందని టిడిపి గవర్నమెంట్ అధికారంలోకి వస్తే అభివృద్ధి జరుగుతుందని అరాచకాలు తగ్గుతాయని, ప్రజలందరూ ఒక మంచి జరుగుతుందని వివరించారు. బాబు ప్రవేశపెట్టే సూపర్ సిక్స్ పథకాలతో పేద బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపుతాయని, అందుకే చంద్రబాబునాయుడు మనం గెలిపించుకొని బాధ్యత ఎంతైనా ప్రజలకు ఉందని ఆయన అన్నారు.

## ప్రచారంలో దూసుకు వెళ్తున్న పశ్చిమ నియోజకవర్గం కూటమి అభ్యర్థి గణబాబు



ఐ ఎన్ బి టైమ్స్ విశాఖపట్నం ఏప్రిల్ 26 :జనసేన, బిజెపి పార్టీలు బలపరిచిన ఉమ్మడి తెలుగుదేశం పశ్చిమ అభ్యర్థి గణబాబు 56 వార్డ్ టిడిపి కార్పొరేటర్ శరగడం రాజశేఖర్ ఆధ్వర్యంలో ప్రచారంలో భాగంగా గవర కంచరపాలెం 56వార్డ్ లో పాదయాత్ర చేశారు, ప్రచారంలో మహిళలు యువత అత్యధికంగా పాల్గొని వారితోపాటు నడుస్తూ ఘన నిరాజనం పలికి హారతులు ఇచ్చారు. అదేవిధంగా ప్రచారంలో స్వచ్ఛందంగా తరలివచ్చిన జనం, తెలుగుదేశం జనసేన బి.జ.పా కూటమి వల్ల ఓటింగ్ ఏకపక్షం అన్న జనం, అలాగే స్థానికేతర వద్దు - స్థానికుడే ముద్దు అని అక్కడ వచ్చిన నినాదాలతో హొరెత్తించారు.ఆ అదేవిధంగా ఉమ్మడి అభ్యర్థి గణబాబు బీ.సీ డిక్లరేషన్ మరియు సూపర్ సిక్స్ పథకాల గురించి ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరికి వివరించారు.విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థిగా గణబాబు ని మరియు విశాఖ పార్లమెంట్ ఎం.పీ అభ్యర్థిగా భరత్" ని సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యంత మెజారిటీతో ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ,56వార్డ్ సెక్రటరీ ఎలమంచిలి కనకేష్, జిల్లా నాయకులు మల్ల శంకర్రావు, జిల్లా బీసీ నాయకులు కాంద్రేగుల వెంకటరావు, బుద్ద గణేష్ , బిశెట్టి.వెంకట్రావు, కోరిపల్లి.సత్యనారాయణ, కాంద్రేకుల.లావణ్య,వరలక్ష్మి, పీల రామారావు, కాళ్ల సత్తిబాబు, రాంప్రసాద్, రమేష్ గౌరీ, బిజెపి ఎస్టి మోర్చా నాయకులు నాగయ్య, బిజెపి నాయకులు ఆశీర్వాదం, శివ, పెంటకోట నాగరాజు, కాల లక్ష్మీపతి, పల్లా ధర్మారావు, రంజిత్, కళ్యాణ్ శంకర్, అవినాష్, విశాఖ జిల్లా కార్యదర్శి దాసరి శివశంకరరావు తెలుగుదేశం,జనసేన, బిజెపి కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మరోసారి మోసపోవడానికి సిద్ధంగా లేని ప్రజలు

- గులకరాయి డ్రామాకు గుణపాఠం గ్యారెంటీ
- భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు



ఐ ఎన్ బి టైమ్స్ విశాఖపట్నం, ఏప్రిల్ 26:ప్రజలను ఎల్లకాలం మోసం చేయడం సాధ్యపడదని తెలుసుకోవాలని ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డిని ఉద్దేశించి భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు హితవు పలికారు. ప్రజలు చైతన్యవంతులను పదే పదే మోసం చేసేవాళ్లకు తగిన గుణపాఠం చెబుతారన్నారు. 4వ వార్డు చేపలుప్పాడ, మంగమారి పేట తదితర ప్రాంతాల్లో శుక్రవారం పర్యటించిన ఆయన స్థానికంగా ఏర్పాటు. చేసిన సభల్లో పాల్గొని ప్రసంగించారు. ఎన్నికలకు ముందు జరిగిన గులకరాయి హత్యాయత్నం సంఘటన చూస్తే మీకేమైనా గుర్తుకు వస్తుందా అని గంటా ప్రశ్నించగా కోడి కత్తి అంటూ అరిచారు. ఎన్నికలకు ముందు ఇలాంటి డ్రామాలకు, ఆ డ్రామాలకు తెర తీసే నాయకులకు కూడా కాలం చెల్లిందని చెప్పారు. ఆస్తులను అమ్మేసి, తాకట్టు పెట్టి తెచ్చిన సొమ్మును బటన్ నొక్కి పంచుతూ అదేదో ఘనకార్యంలా జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారని, ఆయన చేస్తున్న అప్పులకు అంతం ఎక్కడుందని ప్రశ్నించారు. సంపద సృష్టించి సంక్షేమ పథకాలను అమలు చేస్తే మరింత మిన్నగా వాటిని అందించవచ్చని తెలిపారు.కూటమి అధికారంలోకి వస్తే సంక్షేమం ఆగిపోతుందని జగన్మోహన్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఇప్పుడు అందుతున్న సంక్షేమ కార్యక్రమాలకు అదనంగా ఇంకా అనేక పథకాలను ప్రవేశపెడతామని వివరించారు. జగన్మోహన్ రెడ్డిలా కోతలు లేకుండా పథకాలను అందించడం తమ వల్లే అవుతుందన్నారు. మద్యనిషేధం చేశాకే ఓటు అడుగుతానని నమ్మ బలికి 3-4 రేట్లు ధరలు పెంచి ఆ అలవాటున్న పేద ప్రజలపై భారీ భారాన్ని మోపారని తెలిపారు.భీమిలి నియోజకవర్గంలో ఎక్కడకు వెళ్లినా 2014-19లో మంత్రిగా చేసిన అభివృద్ధే కనిపిస్తోందని, గడిచిన ఐదేళ్లలో మాటలు తప్ప చేతల్లో ఒక్క అభివృద్ధి పని కూడా చేపట్టలేదని పేర్కొన్నారు. దారి పొడవునా మంగళ వాయిద్యాలతో పూల వర్షం కురిపిస్తూ చాటిన అభిమానానికి బదులుగా గెలిచిన తర్వాత అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటానన్నారు. ఇళ్ల నిర్మాణం, జెట్టి, తాగునీటి సమస్య తదితర సమస్యలన్నీ పరిష్కరిస్తానని చెప్పారు. ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చూపిస్తానని, వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎంపీగా భరత్, ఎమ్మెల్యేగా తనని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి ఇంచార్జ్ కోరాడ రాజబాబు, స్థానిక నాయకులు అప్పారావు, రాము, కింగ్ తదితరులు పాల్గొన్నారు.

## కారు నడుపుతూ అపస్మారక స్థితిలోకి చేరిన ఒక వ్యక్తి ప్రాణాలు కాపాడిన నగర పోలీసులు



ఐ ఎన్ బి టైమ్స్ విశాఖపట్నం ఏప్రిల్ 26:సకాలంలో స్పందించి వ్యక్తి ప్రాణాలు కాపాడిన పోలీసు అధికారి మరియు సిబ్బందిని అభినందించిన అడిషనల్ డి.జి.పి, కమీషనర్ ఆఫ్ పోలీస్ .అడిషనల్ జిల్లా మేజిస్ట్రేట్ ఏ.రవి శంకర్, ఐ.పీ.ఎస్., గత రాత్రి సుమారు 03:00 గంటల సమయం లో కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో గల మురళీనగర్, వర్మా కాంప్లెక్స్ వద్ద ఒక కారు లో వ్యక్తి, కారు నడుపుతూ అపస్మారక స్థితిలోకి వెళ్లి సదరు వాహనమును రోడ్డు మధ్యలోనే ఆపి, కారులోనే ఉండిపోవడం జరిగినది, అటుగా వెళ్తున్న వారు గమనించి దయల్ 112 కు సమాచారం అందించగా, కంట్రోల్ రూం సిబ్బంది కంచర పాలెం పోలీస్ స్టేషన్ సిబ్బందిని అప్రమత్తం చేయడం జరిగినది.సమాచారం అందుకున్న కంచర పాలెం పోలీస్ స్టేషన్ నైట్ రౌండ్స్ ఎస్.ఐ ఎం.రవి కుమార్ , నైట్ బీట్ కానిస్టేబుల్స్ ఎస్.అప్పల నాయుడు, పిసి-3436, జి.ఎన్. సంతోష్, పిసి-3183 తక్షణం అక్కడకు చేరుకొని, కారులో అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తిని లేపడానికి ప్రయత్నించి, సాధ్యపడక, కారు అద్దం పగులగొట్టి, వ్యక్తిని బయటకు తీసుకు వచ్చి ప్రాథమిక చికిత్స అందించి, దగ్గర లో గల ఆసుపత్రి నందు చేర్చి, అపస్మారక స్థితిలోకి చేరిన వ్యక్తి అదే ప్రాంతానికి చెందిన సి.హెచ్. సత్య ప్రసాద్ గా గుర్తించి, అతని సంభందితులకు సమాచారం అందించారు, గత వారం రోజులుగా వ్యాపార నిమిత్తం పూర్తిగా అలసిపోయి, బిపి డౌన్ కావడం వల్ల అతను అపస్మారక స్థితిలోకి వెళ్ళాడని తెలిపిన డాక్టర్లు ప్రస్తుతం అతని ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపాక, అతని సంభందితులకు అప్పగించడం జరిగినది . సకాలంలో స్పందించి వ్యక్తి ప్రాణాలు కాపాడిన పోలీసు అధికారి మరియు సిబ్బందిని తమ కార్యాలయానికి పిలిచి, అభినందించి, ప్రశంసా పత్రాలను అందజేసిన అడిషనల్ డి.జి.పి, కమీషనర్ ఆఫ్ పోలీస్ అడిషనల్ జిల్లా మేజిస్ట్రేట్ .ఏ.రవి శంకర్, ఐ.పీ.ఎస్.,

## 29 వార్డ్ ప్రచారంలో పాల్గొన భరత్,వంశీ,సినీ నటుడు ఆది

- నేతల ప్రచారంతో భారీగా తరలి వచ్చిన జనం!
- పాలన మారాలి కూటమి ప్రభుత్వం రావాలంటూ నినాదాలు!
- జగన్ రెడ్డి పై వ్యంగ్యాస్త్రాలు సంధించిన ఆది!
- హైపర్ ఆదితో సెల్ఫీలు కోసం యువత పోటీ పోటా పోటీ!



ఐ ఎన్ బి టైమ్స్ విశాఖపట్నం ఏప్రిల్ 26:29వ వార్డులో చందక వీధి సాయిబాబా ఆలయ ప్రాంగణం నుంచి ప్రారంభమైన దక్షిణ నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రచారం ప్రారంభమైంది .అనంతరం దిబ్బల పాలెం ,ప్రకాష్ రావు పేట వరకు ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా వంశీ స్థానిక ప్రజలను స్వయంగా కలిసి గాజు గ్లాసు గుర్తుపై ఎమ్మెల్యే అభ్యర్థిని అయిన తనకు, సైకిల్ గుర్తుపై భరత్ కి ఓటు వేసి పాలనలో మార్పు తీసుకురావాలని ప్రజలను అభ్యర్థించారు .కార్యక్రమంలో అశేష జనం వాడవాడల నుంచి బయటకు రావడంతో పండగ వాతావరణంలా ప్రచారం కొనసాగింది . కూటమి ప్రభుత్వ రావడం తథ్యమని, పాలనలో ఎన్నడూ లేని విధంగా మార్పులు తీసుకొస్తారని ఆకాంక్షించారు. కార్యక్రమంలో భరత్ ప్రచారంలో పాల్గొని ప్రజలకు అభివాదం చేస్తూ, గాజు గ్లాసు, సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు .కార్యక్రమంలో టిడిపి, జనసేన ,బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్ - 2024 సెషన్ -2 ఫలితాల్లో సత్తా చాటిన సిక్కోలు విద్యార్థి



ఐ ఎన్ బి టైమ్స్ జలుమూరు ఏప్రిల్ 26 :జేఈఈ మెయిన్-2024 (సెషన్-2) ఫలితాల్లో సిక్కోలు విద్యార్థి సత్తా చాటాడు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) గురువారం విడుదల చేసిన ఫలితాల్లో జలుమూరు మండలం కరవంజ గ్రామానికి చెందిన చింతు సతీష్‌కుమార్ అదరగొట్టాడు.జేఈఈ మెయిన్‌లో మెరిసిన సిక్కోలు విద్యార్థి చింతు సతీష్ కుమార్ ఆలిండియా 8వ ర్యాంకు కైవసం.జేఈఈ మెయిన్-2024 (సెషన్-2) ఫలితాల్లో సిక్కోలు విద్యార్థి సత్తా చాటాడు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) గురువారం విడుదల చేసిన ఫలితాల్లో జలుమూరు మండలం కరవంజ గ్రామానికి చెందిన చింతు సతీష్‌కుమార్ అదరగొట్టాడు. ఆలిండియా 8వ ర్యాంకు, ఓబీసీ కేటగిరీలో 2వ ర్యాంకు కైవసం చేసుకున్నాడు. తల్లిదండ్రులు ఇద్దరూ ప్రభుత్వ ఉపాధ్యాయులే. తండ్రి చింతు బుచ్చన్న పాలకొండ మండలం లుంబూరు ప్రాథమిక పాఠశాలలో, తల్లి నక్క రమాదేవి విజయనగరం జిల్లా రేగిడి ఆమదాలవలస మండలం ఆమదాలవలస కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్నారు. గ్రామీణ నేపథ్యం కలిగిన సతీష్ చిన్నప్పటి నుంచి చదువుపై ఆసక్తి కనబరిచేవాడు. ప్రాథమిక విద్యాభ్యాసం పాలకొండ ప్రాథమిక పాఠశాలలో జరిగింది. అనంతరం నవోదయ ప్రవేశ పరీక్షలో సీటు దక్కించు కున్నప్పటికీ బాగా చదవగలడనే నమ్మకంతో తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలలో చేర్పించారు. అక్కడే పదో తరగతి వరకు చదివాడు. విశాఖపట్నంలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ పూర్తి చేశాడు. పదో తరగతిలో (సీబీఎస్ఈ సిలబస్) 500 మార్కులకు 472 మార్కులు సాధించాడు. ఇంటర్మీడియట్ (సీబీఎస్ఈ) ఫలితాలు ఇంకా వెలువడలేదు.ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ అదనంగా రెండు గంటలు శ్రమించేవాడిని తల్లిదండ్రుల ప్రోత్సాహం, కళాశాలలో అధ్యాపకుల మార్గనిర్దేశంతో ఈ ర్యాంకు సాధించగలిగాను. కళాశాల నుంచి వచ్చిన తరువాత ప్రతిరోజూ రెండు గంటలు అదనంగా వెనుకబడిన సబ్జెక్టులపై దృష్టి పెట్టేవాడిని. అర్థం కాని అంశాలను మా తల్లిదండ్రులకు ఫోన్ చేసి నేర్చుకునేవాణ్ని. సాఫ్ట్‌వేర్ ఇంజినీరుగా స్థిరపడాలన్నదే నా లక్ష్యం అని తెలిపారు.

# తెలంగాణ గురుకుల కళాశాల ఇంటర్ విద్యార్థుల ర్యాంకుల ప్రభంజనం




ఐ ఎన్ బి టైమ్స్,మంచిర్యాల జిల్లా ప్రతినిధి,ఏప్రిల్26:మంచిర్యాల్ జిల్లా రామకృష్ణాపూర్ లో తెలంగాణ గురుకుల బాలికల పాఠశాల /కళాశాల ఇంటర్మీడియట్ ప్రథమ,ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ర్యాంకుల ప్రభంజనం సృష్టించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రధానోపాధ్యాయురాలు బి.వి ప్రేమ రాణి మాట్లాడుతూ మా ఈ గురుకుల పాఠశాలలో విద్యార్థులు ఇంటర్మీడియట్లో అత్యున్నత ప్రతిభను చాటుతూ ర్యాంకులు రావడం చాలా సంతోషంగా ఉందని, పిల్లల తల్లిదండ్రులు మాతో ఎల్లవేళలా సహకరించేవారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డి,తిరుమల, యండి సఫియా,మరియు కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు

---

# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్

## ఆధ్వర్యంలో అంబలి పంపిణీ



ఐ ఎన్ బి టైమ్స్ గజ్వేల్ ఏప్రిల్ 26:సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ ఆద్వర్యంలో జగ్గయ్య శ్రీనివాస్ సౌజన్యంతో కీర్తి శేషులు భూమయ్య జ్ఞాపకార్థం అంబలి పంపిణీ వాసవి క్లబ్ అధ్యక్షుడు జగ్గయ్య గారి శేఖర్,ప్రధాన కార్యదర్శి సిద్ది నవీన్ కోశాధికారి వెంకటేష్,కిరాణా అసోసియేషన్ అధ్యక్షుడు సిద్ది బిక్షపతి అధ్యక్షతన అంబలి పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ,సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్,అయ్యప్ప దేవాలయం అధ్యక్షుడు ఎర్రం శ్రీనివాస్ మాట్లాడుతూ వాసవి క్లబ్ సేవలు అభినందనీయం అంబలి ఆరోగ్యానికి చాలా మంచిది అని అంబలి పంపిణీ నిర్వాహకులను అభినందించారు అలాగే పార్టీలకి అతీతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా ఆర్యవైశ్యులు నిలుస్తున్నారని అన్నారు ప్రతి ఒక్కరూ సేవా నిరతి కలిగి ఉండాలని వాసవి క్లబ్ ఏర్పాటు చేసిన అనతి కాలంలోనే ఎన్నో సేవాకార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రం వివిధ కూడళ్లలో ఏర్పాటు చేసి ప్రజల పొందుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతినిధి నాయిని యాదగిరి,గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొహాన్న గారి రాజు,ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, రాజశేఖర రెడ్డి, గజ్వేల్ గౌడ సంఘం అధ్యక్షుడు రాజా గౌడ్,ఆర్యవైశ్య నాయకులు భద్రయ్య,తోట బిక్షపతి కైలాస ప్రభాకర్,కైలాస ప్రశాంత్,ఉమేష్, సతీష్,ఉప్పల కృష్ణమూర్తి, కాశీనాథ్,గంగా రమేష్,లక్ష్మణ్, బచ్చు రవి,శివకుమార్,గంజి లక్ష్మయ్య,సంపత్,ప్రసాద్,నితీష్, మహేందర్ ,గాందే రామేష్,గాందే సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

---

# గజ్వేల్ లోని సీతారామ, ఉమామహేశ్వరుల కళ్యాణానికి గోటి తలంబ్రాలు సిద్ధంబీ రామకోటి రామరాజు



ఐ ఎన్ బి టైమ్స్ గజ్వేల్ ఏప్రిల్ 26:గజ్వేల్ లో జరిగే సీతారామ ఉమామహేశ్వరుల కళ్యాణం కోసం వేలాది భక్తులచే ఒడ్లను ఓలిపించి గోటి తలంబ్రాలుగా సిద్ధం చేపిస్తుంది శ్రీరామకోటి భక్త సమాజం. శుక్రవారం నాడు శేషసాయి మోక్షమందిరంలో గోటి తలంబ్రాలు అందజేశారు.ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు మాట్లాడుతూ భద్రాచల దేవస్థానంలో జరిగిన సీతారాముల కళ్యాణానికి 150కిలోల గోటి తలంబ్రాలను అందించిన చరిత్ర తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రామకోటి సంస్థకు దక్కిందన్నారు. అదే సంకల్పంతో గజ్వేల్ లో జరిగే సీతారాములకు కూడా గోటి తలంబ్రాలు అందిచాలని భక్తుల కోరిక మేరకు శ్రీకారం చుట్టామన్నారు.ఈ కార్యక్రమంలో ఉప్పల మెట్టయ్య, యెల్లు రాంరెడ్డి, శేషసాయి భక్తభృదం పాల్గొన్నారు.

---

# ఏపీ పోలీసు అధికారులపై ఈసీకి మరోసారి బీజేపీ ఫిర్యాదు

- డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డిని బదిలీ చేయాలంటూ అభ్యర్థన
- పోస్టల్ బ్యాలెట్ ఓట్లను కొందరు అధికారులు వినియోగించుకోనివ్వడంలేదని ఆరోపణ
- పోస్టల్ బ్యాలెట్ గడువుని మరింత పొడగించాలని ఈసీకి విజ్ఞప్తి



ఐ ఎన్ బి టైమ్స్ అమరావతి ఏప్రిల్ 26:రాష్ట్రవ్యాప్తంగా శాంతిభద్రతల్లో వైఫల్యం ఉన్నా, రాజకీయ నేతలపై దాడులు జరుగుతున్నా డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి పట్టించుకోవటం లేదంటూ రాష్ట్ర ఎన్నికల సంఘానికి బీజేపీ ఫిర్యాదు చేసింది. ఏపీ డీజీపీని బదిలీ చేయాలంటూ ఏపీ ఎన్నికల ప్రధానాధికారి కార్యాలయంలో ఈ మేరకు బీజేపీ నేతలు మరోసారి ఫిర్యాదు చేశారు. రాజేంద్రనాథ్‌రెడ్డిని తప్పించాలని ఇప్పటికే రెండు సార్లు ఫిర్యాదు చేశామని ప్రస్తావించారు.ఏపీలో కొందరు ఐఏఎస్, ఐపీఎస్‌లు రాజకీయ సేవా అధికారులుగా మారిపోయారని బీజేపీ సీనియర్ నేత భానుప్రకాశ్‌రెడ్డి ఆరోపించారు. పోస్టల్ బ్యాలెట్‌ల జారీలో ఎన్నికల అధికారులు నిబంధనలు పట్టించుకోవడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. కొందరు అధికారులు ఉద్దేశపూర్వకంగా పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని ఉపయోగించుకోనివ్వకుండా అడ్డుపడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు, అత్యవసర సర్వీసుల్లో ఉన్న 10 లక్షల మందికి పోస్టల్ ఓట్లు ఉన్నాయని, ఈ వ్యవహారంపై విచారణ జరిపి పోస్టల్ బ్యాలెట్ల గడువు సమయాన్ని మరింత పొడగించాలని భానుప్రకాశ్ రెడ్డి కోరారు.


# నేను పక్కా లోకల్

- బైటివాళ్లతో మనకు ప్రయోజనం లేదు
- దొంగ మాటలకు, ప్రలోభాలకు లొంగవద్దు
- ధర్మాన్ని, అభివృద్ధిని పట్టించుకోని కాంగ్రెస్, బీఆర్ఎస్
- ములకలపల్లి ర్యాలీలో తాండ్ర వినోద్ రావు




ఐ ఎన్ బి టైమ్స్ ఖమ్మం ఏప్రిల్ 26:తాను పక్కా లోకల్ అభ్యర్థినని, ఈ గడ్డ బిడ్డగా ఇక్కడి సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరిస్తానని ఖమ్మం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు చెప్పారు.తన స్వగ్రామమైన తిమ్మంపేట గ్రామంలో శుక్రవారం నాడు ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన వినోద్ రావుకు ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. ముల్కలపల్లిలో జరిగిన రోడ్ షో లో ప్రసంగిస్తూ ఈ ప్రాంత అభివృద్ధికి ఈ భూమి పుత్రుడిగా తాను అహరహం పాటుపడతానని హామీ ఇచ్చారు. "ఈ గడ్డ బిడ్డగా మీ అభివృద్ధికి నాది భరోసా. మీరు జై శ్రీరామ్ అని గట్టిగా నినాదాలు చేస్తే తిమ్మంపేట లో ఉన్న మా ఇంట్లో వాళ్లకు కూడా వినిపిస్తుంది. ఈ ప్రాంతం వాడినైన నాకు ఇక్కడి సమస్యలు తెలుసు. మీరు దీవించి ఢిల్లీ పంపిస్తే మన ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాను," అని చెప్పారు.నికార్సైన కాంగ్రెస్ నాయకుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సతీమణి ని కాదని, స్థానికేతరుడైన వ్యక్తికి కాంగ్రెస్ అధిష్ఠానం టికెట్ ఎలా ఇస్తుందని రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్న నేపథ్యంలో తన సొంత మండలంలో తాండ్ర వినోద్ రావు చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. " నేను పక్కా లోకల్. బైటి నుంచి వచ్చిన వాళ్ళం కాదు మనం. మన సమస్యలు మనం పరిష్కరించుకుందాం," అని తన ప్రసంగం చివర్లో కూడా అయన నొక్కిచెప్పారు. అదే సమయంలో, ఎవరెన్ని ప్రలోభాలు పెట్టినా లొంగవద్దని ఓటర్లను అభ్యర్థించారు.మోడీ జీ సమర్థ పాలనలో దేశం ప్రగతి పథంలో దూసుకుపోతుంటే తెలంగాణా ఏర్పడిన తర్వాత ఒక్క మంచి విద్యా కేంద్రంగానీ, ఆసుపత్రిగానీ, పరిశ్రమ గానీ ఈ ప్రాంతానికి రాలేదని వినోద్ రావు ఆవేదన వెలిబుచ్చారు. తనకు ఒక అవకాశం కల్పిస్తే ములకలపల్లి ని దేశంలో ఉత్తమమైన మండలంగా, ఖమ్మం నియోజకవర్గాన్ని అగ్రగామిగా మారుస్తానని అయన అన్నారు.దక్షిణ అయోధ్యగా పేరున్న భద్రాచలం అభివృద్ధి బీ ఆర్ ఎస్, కాంగ్రెస్ లకు పట్టలేదని కూడా వినోద్ రావు విమర్శించారు. "దేవుడ్ని, ధర్మాన్ని, అభివృద్ధిని ఆ పార్టీలు పట్టించుకోవడం లేదు. ఆరొందల సంవత్సరాల కల అయిన అయోధ్యలో బాల రాముడి ప్రతిష్ఠ జరుగుతుంటే కాంగ్రెస్, బీ ఆర్ ఎస్ పార్టీలు ఆ కార్యక్రమానికి దూరంగా ఉన్నాయి," అన్నారు.నరేంద్ర మోడీ నాయకత్వంలోని బీజేపీ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ, మోడీ జీని ఖమ్మం జిల్లాకు తీసుకురాబోతున్నట్లు చెప్పారు.ఈ రోడ్ షో లో బీజేపీ భద్రాద్రి-కొత్తగూడెం అధ్యక్షుడు రంగా కిరణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి, నియోజకవర్గ కన్వీనర్ దుర్గా శ్రీనివాస్, పార్లమెంటు కన్వీనర్ నంబూరు రామలింగేశ్వరరావు, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి మద్దాల దేవి, ములకలపల్లి మండల ఇన్చార్జ్ వాసం పోలయ్య, స్టేట్ కౌన్సిల్ మెంబర్ ముసలయ్య, మండల అధ్యక్షులు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు వెంకట అప్పారావు, ప్రధాన కార్యదర్శులు సీతారాములు, శంకర్, కిసాన్ మోర్చా అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# బివిసి లాజిస్టిక్ కొరియర్ సర్వీస్ ముసుగులో బంగారం వెండి వస్తువులు తరలింపు




ఐ ఎన్ బి టైమ్స్ విజయనగరం ఏప్రిల్ 26 :సార్వత్రిక ఎన్నికల లో భాగంగా జిల్లా ఎస్పీ శ్రీమతి ఎం.దీపిక, ఐపిఎస్ ఆదేశాలతో శుక్రవారం డెంకాడ మండలం రాజాపులోవ వద్ద డెంకాడ ఎస్సై కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పోలీసు బృందాలు వాహన తనిఖీలు చేపడుతుండగా ముగ్గురు వ్యక్తులు బివిసి లాజిస్టిక్ కొరియర్ సర్వీసు పేరుతో ఉన్న మారుతి వ్యానులో బంగారం మరియు వెండి వస్తువులను విశాఖపట్నం నుండి విజయనగరం తరలిస్తుండగా అదుపులోకి తీసుకొని, విచారణ చెయ్యగా వారి వద్ద ఎటువంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో ఇన్కమ్ ట్యాక్స్ డిపార్టుమెంటు వారి వద్దకు తదుపరి చర్యల నిమిత్తం పంపనున్నట్లుగా భోగాపురం సిఐ వెంకటేశ్వరరావు తెలిపారు.పట్టుబడిన బంగారు వస్తువుల, వెండి వస్తువులు 15 కిలోలు ఉంటాయన్నారు. సీజ్ చేసిన వస్తువుల విలువ సుమారు రూ. 6 కోట్ల 40 లక్షలుగా ఉంటుందని అంచనా వేసినట్లుగా ఆయన తెలిపారు. బంగారం తరలిస్తున్న వ్యక్తులు (1) వేపగుంటకు చెందిన బల్ల జగదీశ్ (2) విశాఖపట్నం మద్రిపాలెం కు చెందిన కుబేర మంజునాథ్ సింగ్ (3) మందపాటి శ్రీనివాసరాజు గా గుర్తించామని భోగాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు తెలిపారు.

# మాచర్లలో పదిహేను నామినేషన్లు ఆమోదం తొమ్మిది తిరస్కరణ: రిటర్నింగ్ అధికారి జేసీ శ్యాంప్రసాద్



ఐ ఎన్ బి టైమ్స్ మాచర్ల నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 26 : ప్రధాన పార్టీల అభ్యర్థుల నామినేషన్లు ఆమోదం.స్క్రూటీనీలో వివరాలు వెల్లడించిన జేసీ.ఇరవై తొమ్మిదిన విత్ డ్రా నిర్వహిస్తాం.రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి మాచర్ల నియోజకవర్గంలో ఈసీ ప్రకటించిన గడువులోపు ఇరవై నాలుగు మంది అభ్యర్థుల నుండి నలభై నామినేషన్లు దాఖలు కాగా శుక్రవారం నామినేషన్ల స్క్రూటిని నిర్వహించినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి శ్యాం ప్రసాద్ తెలిపారు. అందులో భాగంగా పదిహేను నామినేషన్లు ఆమోదం పొందగా తొమ్మిది నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయన్నారు. ఆమోదం పొందిన వాటిలో ప్రధాన పార్టీలకు సంబంధించిన వైసీపి తరపున పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఎన్డీఏ కూటమి తరపున జూలకంటి బ్రహ్మానందరెడ్డి, కాంగ్రెస్ పార్టీ తరపున యరమల రామచంద్రారెడ్డి తదితర పార్టీల నుండి పలువురు అభ్యర్థుల నామినేషన్లు ఆమోదం పొందాయన్నారు. ఈసీ నిబంధనల ప్రకారం తొమ్మిది నామినేషన్లు తిరస్కరించబడ్డాయన్నారు. నేటి నుండి ఇరవై తొమ్మిదవ తేదీ లోపు పోటీ నుండి విరమించుకోవాలనుకునే అభ్యర్థులు ఇరవై తొమ్మిదిన విత్ డ్రా చేసుకోవచ్చని తెలిపారు. ఆయన వెంట తహసిల్దార్ మంజునాథరెడ్డి, పలువురు అధికారులున్నారు.

# విశాఖ ఎంపీ అభ్యర్థి డా. బొత్స ఝాన్సీ లక్ష్మికి, ఆడారి ఆనంద్ కుమార్ కి మద్దతుగా రమణ కుమారి



ఐ ఎన్ బి టైమ్స్ విశాఖపట్నం ఏప్రిల్ 26 :విశాఖపట్నం జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కర రావు గారి ఆధ్వర్యంలో వైసిపి విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా విశాఖ పశ్చిమ నియోజకవర్గం 91వార్డు పరిధిలో పాత గోపాలపట్నం,బుచిరాజుపాలెం,లక్ష్మి నగర్,బాజీ జంక్షన్ లో ఇంటింటా ప్రచారం అనంతరం రోడ్ షో చేసారు.ఈమేరకు ప్రజలుతో కొంతసేపు ముచ్చటించారు.రానున్న ఎన్నికల్లో మద్దతు తెలిపి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులు ఎస్.ఎ రెహమాన్ గారు,రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ ,91 వ వార్డు అధ్యక్షులుగునిశెట్టి శ్రీనివాసరావు ,92 వ వార్డు అధ్యక్షులు గొర్లే అప్పలస్వామి నాయుడు ,పార్టీ మండల అధ్యక్షులు గేదెల మురళీకృష్ణ ,91, 92 వార్డుల వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ఎస్ఎల్ఎఫ్ సభ్యులు బూత్ కమిటీ సభ్యులు, కన్వీనర్లు, గృహసారథులు, వివిధ అనుబంధ సంస్థల మహిళలు ,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

---

# 24వ వార్డు బిజెపి,జనసేన నుండి వైస్సార్సీపీ లో చేరికలు.. కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన కె కె రాజు!



ఐ ఎన్ బి టైమ్స్ విశాఖపట్నం ఏప్రిల్ 26 :విశాఖపట్నంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర నియోజకవర్గం కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశంలో 24వవార్డు గాంధీనగర్ కు చెందిన బిజెపి మరియు జనసేన నుండి పలువురు యువకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.వీరికి కె కె రాజు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ అభివృద్ధికి ఆకర్షితులై నేడు పార్టీలో చేరిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేసి ఈ ఎన్నికల్లో వైసీపీ విజయానికి కృషి చేయాలని కోరారు. ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుందని ఆయన అన్నారు.

UNB టైమ్స్
శనివారం 27 ఏప్రిల్ 2024




# మారుతీ సుజుకీ నికర లాభం రూ.3,878 కోట్లు




న్యూఢిల్లీ: దేశీయ అతిపెద్ద కార్ల కంపెనీ మారుతీ సుజుకీ త్రైమాసిక ఫలితాల్లో అదరగొట్టింది. మార్చితో ముగిసిన 4వ త్రైమాసికంలో కంపెనీ స్టాండలోన్ ప్రాతిపదికన 3,877.8 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో వచ్చిన 2,623.6 కోట్ల నికర లాభంతో పోల్చితే ఇది 47.8 శాతం ఎక్కువ. అమ్మకాల్లో భారీ పెరుగుదల లాభాలు పెరగడానికి దోహదం చేసింది. 4వ త్రైమాసికంలో మొత్తం రెవెన్యూ 38,234.9 కోట్లుగా ఉన్నట్లు తెలిపింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో వచ్చిన ఆదాయం 32,048 కోట్లతో పోల్చితే ఇది 19.3 శాతం ఎక్కువ. మూడో త్రైమాసికంలోనూ కంపెనీ ఆదాయం 14.79 శాతం పెరిగి 33,308.7 కోట్లుగా ఉంది. పూర్తి ఆర్థిక సంవత్సరానికి కంపెనీ 13,209.4 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. అంతకు ముందు ఏడాదితో పోలిస్తే 64.1 శాతం పెరిగింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో కార్యకలాపాల ద్వారా వచ్చిన ఆదాయం 20 శాతం పెరిగి 1.41 లక్షల కోట్లకు చేరినట్లు మారుతీ సుజుకీ తెలిపింది. పూర్తి ఆర్థిక సంవత్సరానికి కంపెనీ ఒక్కో షేరుపై 125 రూపాయలు డివిడెండ్ ప్రకటించింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో మొత్తం 21,35,323 వాహనాలను విక్రయించింది. ఒక ఆర్థిక సంవత్సరంలో ఈ స్థాయిలో విక్రయాలు నమోదు కావడం ఇదే మొదటిసారి. అంతకు ముందు ఆర్థిక సంవత్సరంతో పోల్చితే అమ్మకాలు 8.6 శాతం పెరిగాయి. దేశీయ మార్కెట్లో 18,52,256 యూనిట్ల అమ్మకాలు జరిపింది. 2,83,067 యూనిట్లను ఎగుమతి చేసింది. ఒక్క మార్చితో ముగిసిన త్రైమాసికంలోనే [illegible] 5,854,031 యూనిట్ల విక్రయాలు నమోదు చేసినట్లు కంపెనీ తెలిపింది. వరుసగా మూడో సంవత్సరం కంపెనీ టాప్ ఎగుమతి దారుగా నిలిచింది. దేశం నుంచి ఎగుమతైన మొత్తం వాహనాల్లో 41.8 శాతం మారుతీ సుజుకీ కంపెనీకి చెందినవే ఉన్నాయని తెలిపింది.

# డీజీసీఏ కొత్త రూల్

## అవసరమైన సేవలకే చెల్లింపు



న్యూఢిల్లీ: విమాన టికెట్ కొనుగోలు చేసే సమయంలో పలు రకాల సర్వీసులను ఈ ధరలోనే కలుపుతున్నారు. దీని వల్ల అవసరంలేని సేవలకు కూడా ప్రయాణికులు చెల్లించక తప్పని పరిస్థితి. దీన్ని నివారించేందుకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) ఓ ప్రతిపాదన చేసింది. [illegible]

# 17వేల ఐసీఐసీఐ క్రెడిట్ కార్డుల బ్లాక్




బెంగళూరు: [illegible]

# ఒత్తిడి చేస్తే వెళ్లిపోతాం

## భారత్ నుంచి వైదొలుగుతామని వాట్సప్ వార్నింగ్

- ఐటీ నిబంధనలపై అభ్యంతరం
- భావ ప్రకటన స్వేచ్ఛకు భంగం
- ఇలాంటి నిబంధనలు ఎక్కడాలేవన్న వాట్సప్



న్యూఢిల్లీ: [illegible]

# వరుస లాభాలకు బ్రేక్

## నష్టాల్లో ముగిసిన మార్కెట్లు



ముంబయి: [illegible] సెన్సెక్స్ 609.28 పాయింట్లు నష్టంతో 73730.16 వద్ద ముగిసింది. నిఫ్టీ 150.40 పాయింట్లు నష్టంతో 22419.95 వద్ద ముగిసింది. [illegible]

### లాభపడిన షేర్లు

[illegible]

### నష్టపోయిన షేర్లు

[illegible]

## అపోలో హెల్త్‌కోలో అడ్వెంట్ పెట్టుబడి రూ.2,475 కోట్లు

హైదరాబాద్: [illegible]

# సందేశ్‌ఖాలీలో సీబీఐ సోదాలు

## విదేశీ ఆయుధాలు, బాంబులు స్వాధీనం



కోల్‌కతా: [illegible]

# డ్రాగన్ కుయుక్తులు

- సియాచిన్ సమీపంలో రోడ్లేస్తున్న చైనా
- తాజాగా ఫొటోలు వెలుగులోకి



న్యూఢిల్లీ: [illegible]

# ఐపీఓకు స్విగ్గీ రెడీ

బెంగళూరు: [illegible]

# మాల్యా అక్కడికొస్తే అప్పగించండి




న్యూఢిల్లీ: [illegible]

# ఇరాన్‌తో వ్యాపారం

## భారత్ కంపెనీలపై అమెరికా నిషేధం



న్యూఢిల్లీ: [illegible]

# మీకు అధికారంపైనే శ్రద్ధ

- ఢిల్లీ ప్రభుత్వంపై కోర్టు ఆగ్రహం
- పిల్లలకు బుక్స్ సప్లయ్‌లో

విఫలమయ్యారని విమర్శ




న్యూఢిల్లీ: [illegible]

# స్త్రీ ధనంపై భర్తకు హక్కులేదు

న్యూఢిల్లీ: [illegible]